గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సంజయ్ కుకుమార్
మరియు
గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీమతి అనిస్

**సి.యం.ఏ.నెంబరు.331/2016**

**తీర్పు**
*(గౌరనీయులైన న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్ గారిచే వెలువరించబడినది.)*

ఐ.ఏ.నెం.549/2014 (ఓ.యస్.నెం.281/2014)లో 22-02-2016న వివేకవంతుడైన 12వ అదనపు జిల్లా కోర్టు, కుటుంబ న్యాయస్థానం జడ్జి, జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సి.పి.సి. లోని ఆర్డర్ 43, రూల్1 కింద ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలైంది. ఆ ఉత్తర్వులలో ట్రయల్ కోర్టు, ఆర్డర్ 38 రూల్ 5 సిపిసి క్రింద ప్రతివాది/వాది దాఖలు చేసిన పిటిషన్ను అనుమతిస్తూ గతంలో జారీ చేసిన మధ్యకాలీన జప్తు ఉత్తర్వులను ఖాయ పరిచింది.తద్వారా వ్యధ చెంది, ప్రతివాది అప్పీలులో ఉన్నా..

అప్పీలుదారు/ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.యం.విద్యాసాగర్ మరియు ప్రతివాది/వాది తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.వి.యల్.సురేంద్ర తమ తమ వాదనలను వినిపించారు.

ప్రతివాది/వాది రూ.46.04,500/- మరియు తదనంతర వడ్డీ వసూలు నిమిత్తం ఓ.యస్.నెంబరు.281/2014 దాఖలు చేశాడు. దిగువ కోర్టు గతంలో మధ్యంతర జప్తు

ఉత్తర్వులను జారీ చేసినట్టుగా విషాదమవుతోంది. ఇరు పక్షాల వాదనలను విన్న తర్వాత, సదరు జప్తు ఉత్తర్వులను ఖాయపరుస్తూ అప్పీలు చేయబడిన ఉత్తర్వులను వెలువరించడమైనది.

విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.యం.విద్యాసాగర్ వాదనలను వినిపిస్తూ తన కక్షిదారు ఇది వరకే రూ.10,00,000/- ప్రతివాది/వాదికి చెల్లించడం జరిగిందని, మరో రూ.15,00,000/-, స్థిరాస్తి హామీ కాక, తన విశ్వసనీయతను కాపాడుకునే దిశగా, దావా పరపతి బదిలీకి గాను జమ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని వివరించాడు.

విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.వి.యల్. సురేంద్ర వాదనలు వినిపిస్తూ ఆ సొమ్ము రూ.10,00,000/- తనకు అందాయని తన క్లెయంటు అంగీకరించాడని, ఇంకా మొత్తం బాకీ ఉన్న రూ.46,04,500/- లెక్కించే సంధర్బంలో మిగిలిన బాకీ మొత్తాన్నిమూల్య వివరణలో పొందు పరచినట్టుగా వివరించాడు. న్యాయవాది ఇంకా వాదనలు వినిపిస్తూ తన కక్షిదారు దావా నెగ్గిన పక్షంలోను మరియు అసలు సొమ్ము పైన వడ్డీ చెల్లించాల్సి ఉండడం వల్ల దావా పరపతి బదిలీకి కేవలం రూ.15,00,000/- జమ చేస్తే సరిపోదని వివరించాడు.

దావాలోని వివాదాంశలు ఇంకా నిర్ణయంచాల్సి ఉన్నందున, వాటికి సంబంధించి విద్యావంతుడైన న్యాయవాది వివరాలు మా ముందుంచినా కేసు మెరిట్స్ లోకి వెళ్లడం ఈ కోర్టు తొందరపాటు చర్యే [ప్రీ మెచ్యూర్] అవుతుంది. ఈ నేపథ్యంలో, దావాలో ప్రతివాది దావా క్లెయిమ్ కు పూచీ సమకూర్చిన పక్షంలో అది అంతిమ న్యాయము అమలు పరచినట్లవుతుంది.

విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.యం.విద్యాసాగర్, తన కక్షిదారు రూ.15,00,000/- దావా పరపతి బదిలీకి జమ చేసేందుకు సమ్మతిస్తున్నాడని, తన కక్షిదారు మిగిలిన దావా క్లెయిమ్ కు సంబంధించి స్థిరాస్తి హామీని ప్రతిపాదిస్తూన్నాడని నివేదించాడు. అందువల్ల, ఈ నేపథ్యంలో ఆవిధంగా చేయడానికి అతన్ని అనుమతించడం సముచితంగా ఉంటుందని మేము భావిస్తున్నాము. ఇందుకు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.వి.యల్. సురేంద్ర కూడా సమ్మతిని తెలియపర్చాడు. విద్యావంతుడైన న్యాయవాది శ్రీ వి. ఎల్. సురేంద్ర కూడా ఈ చర్యను అంగీకరించారు.

అప్పీలుదారు/ప్రతివాది రూ.15,00,000/- వివేకవంతుడైన 12వ అదనపు జిల్లా జడ్జి (కుటుంబ న్యాయస్థానం) కోర్టులోని ఓ.యస్.నెం. 281/2014 దావా పరపతి బదిలీకి జమ చేసే షరతు మీద ఇంకా మిగిలిన దావా క్లెయిమునకు సంబంధించి సదరు కోర్టు సంతృప్తి మేరకు స్థిరాస్తి హామీ ప్రతిపాదనను లోబడి అప్పీలు చేయబడిన ఉత్తర్వులను రద్దు పరుస్తూ ఉత్తర్వు చేయడమైనది. .పైన పేర్కొనబడిన,సొమ్ము మరియు స్థిరాస్తి హామీని ఈ తీర్పు కాపీ అందిన తేదీ నుంచి నాలుగు వారాల్లోగా సమకూర్చ వలసిందిగా ఆదేశించడమైనదిపూర్తి దావా క్లెయిమ్ నాకు సంబంధించి హామీని ట్రయల్ కోర్టు సంతృప్తి మేరకు సమకూర్చే వరకు, అప్పీలు చేయబడిన ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

సివిల్ మిస్లేనియస్ అప్పీలు తదనుసారంగా, పైన సూచించిన మేరకు

అనుమతించడమైనది. ఈ తుది తీర్పులో పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా పెండింగులో ఉన్న వివిధ పిటిషన్లును ముగించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

---

**న్యాయమూర్తి సంజయ్ కుమార్**

---

**అనిస్, న్యాయమూర్తి**

21 నవంబర్, 2016